# ఆదివారం ఆరాధన ఎలా వచ్చింది?

**అబద్ధబోధకులు పునరుత్థాన దినమని చెప్పినందునా?**
**లేక**
**రోమన్ కథోలిక్ పోపు మార్చినందునా?**

## "SUNDAY MY MARK OF AUTHORITY AND POWER"

అని అంటున్న కాన్‌స్టంటైన్ చక్రవర్తి A.D. 321

మత్తయి 28:1 ప్రకారం విశ్రాంతిదినము శనివారం. దానియేలు 7:25 ప్రవచన నెరవేర్పుగా రాజైన కాన్‌స్టంటైన్ సృష్టికర్త పండుగ కాలములను, న్యాయ పద్ధతులను నివారణ చేయబూనుకొని క్రీ|| శ 321 లో శనివారమున సబ్బాతు ఆరాధనకు కూడు పద్ధతిని ఆదివారమున ఆరాధనకు మార్చినట్లు చరిత్రలు, ఎన్‌సైక్లోపీడియాలు, బైబిలు డిక్షనరీలు ఋజువు చేయుచున్నవి. లేఖనాలు పరిశీలిస్తుంటే ఆదివారమున ఆరాధనకు కూడవలెనన్న ప్రసక్తి లేనేలేదు.

***ఆదివారము అనుమాట క్రొత్తనిబంధనలో 8 సార్లు మాత్రమే కనిపించును. అయిననూ అవి ఆరాధనకు సంబంధించిన రిఫరెన్సులు కానే కావు. చదవండి, మత్తయి 28:1, మార్కు 16:2,9, లూకా 24:1 యోహాను 20:1,19, అ||కార్య 20:7, 1. కొరింథీ 16:2.***

**మన రక్షకుడైన యషువ మెస్సీయ శనివారముననే ఆరాధనకు కూడినాడు, వెళ్ళినాడు, బోధించినాడు. అది ఆయన వాడుక, క్రమము.** మత్తయి 4:23, 9:35,12:9-14, 13:53, మార్కు 1:21, 39. 3:1-6, 6:2, లూకా 4:15,16,31; 6:6-11. 13:10-17, యోహాను 6:59, 9:14, 18:20, ఎందుకంటే యషువ మెస్సీయ విశ్రాంతిదినమునకు యజమానుడై యున్నాడు. మత్తయి 12:8, మార్కు 2:28, లూకా 6:5.,

**ఆయన శిష్యులైన అపోస్తలులంతా శనివారమునే ఆరాధనకు కూడినారు, వెళ్ళినారు, అదివారి వాడుక, క్రమము.** చదవండి. అ||కార్య 9:20. 13:5,14,42,44, 14:1. 16:13-15,17:1-4,10. 18:4,19. 19:8.,

అపోస్తలులంతా యషువ మెస్సీయను పోలి, మరియూ ఆయన అడుగుజాడల మాదిరిలో ఒకే ఆత్మతో నడిచారు. (1 కొరింథీ 11:1 1. పేతురు 2:21

అ॥కార్య 4:32) విశ్వాసులనందరినీ అదే పునాదిమీద కట్టినారు. (ఎఫెస్సీ 2:20) ఆ బోధ నిమిత్తమే పోరాడమన్నారు. (యూదా 3) అన్ని సమాజములకు అదే క్రమమును నేర్పినారు. (1 కొరింథీ 4:17, 7:17)

వాక్య ప్రకారము ఆదివారం పనిచేయవలసిన రోజు. అలా లేఖనాలలో ఆజ్ఞాపించబడియున్నది. నిర్గమ 20:9. సృష్టికర్త పని చేసినరోజు (ఆది 1:3-5) యావె ఆలయము మూయబడినరోజు (యెహె 46:1) పనిచేసుకునే రోజు (లూకా 13:14) ఆదివారం ఆరాధనకు కూడుట అనునది సాతాను క్రియ అది పరలోకపు తండ్రి ఆజ్ఞకాదు.

**అబద్ధబోధకులు అ॥కార్య 20:7 చూపించి ప్రభురాత్రి భోజనమనీ, 1 కొరింథీ 16:2 చూపించి ఆదివారపు చందాఅనీ, మార్కు 16:9 చూపించి పునరుత్థాన దినమనీ మోసగించుచున్నారు.** (ఇండియా బైబిలు లిటరేచర్ వారి "The Family Devotional Study Bible" మరియు "Good News Bible" తీసి మార్కు 16:9-20 గూర్చి ఏమి వ్రాయబడినదో చదవండి చదివి ఆదివారము పునరుత్థానము అనే మోసపు మాటలు మానండి) అబద్ధబోధకులలో ఆరితేరినవారైతే దినములతో సంబంధంలేదు, అన్నిదినములు సమానమే, అన్ని దినాలు ఆరాధన చేయవచ్చునని మోసగిస్తున్నారు. వేశ్యలకు అన్ని దినములు సమానమే. (యెహెజ్కెలు 23:38)

నిత్యజీవంలో ప్రవేశించాలంటే ధర్మశాస్త్రములోని (లూకా 10:25-28) ఆజ్ఞలు గైకొనవలసి ఉన్నదని మెస్సీయ బోధించాడు. మత్తయి 19:16-20 అలాగే అపోస్తలులు బోధించారు. 1.కొరింథీ 7:19, ప్రకటన 12:17, 22:14 (See in English) పది ఆజ్ఞలలో గల నాల్గవ ఆజ్ఞ విశ్రాంతిదినమైన శనివారమున ఆరాధనకు కూడుటయైయున్నది. నాశనముకు పోవు ఆదివారపు ఆరాధన ద్వారము వెడల్పు విశాలమైయున్నది. ప్రపంచలోని క్రైస్తవులందరూ అదే దారిలో నరకమునకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. మత్తయి 7:13, 14.

ఆదివారమున ఆరాధనకు పిలుచు ప్రతీవాడూ అబద్ధబోధకుడే. నిజ విశ్వాసుల ఆరాధనాదినము శనివారమే. **సమాజముగా కూడుట మానక.... (హెబ్రీ 10:24). సమాజమందిరములన్నియు సబ్బాతుదినముననే ఆరాధనకు కూడుకొనును. యెహెజ్కేలు 46:1. అ॥కార్య. 13:42,44.**

**వివరములకు వ్రాయండి సంప్రదించండి :**

**A.O.T.L.E**

**మలికిపురం - 533 253**, ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613